హిందూ ఉత్సవ సమితికి ఎమ్మెల్యే విరాళం

తాండూరు, సెప్టెంబర్9: వినాయక ఉత్సవాలను సంతోషాల నడుమ జరుపుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం హిందూ ఉత్సవ సమితికి రూ.3,51,000 వేల విరాళాన్ని తాండూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...వినాయక ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం శాంతి భద్రతలకు సహకరించాలన్నారు.

సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పరిగి, సెప్టెంబర్ 9 : సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం పరిగిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శంకర్ పూలమాల వేశారు. గిరిజన తాండలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు, రిజర్వేషన్‌ల సాధనకు సేవాలాల్ సేన పోరాటాలు చేసిందన్నారు. గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సాధించేందుకు నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా గౌరవాధ్యక్షులు రవినాయక్, సలహాదారులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మోహన్, తాలూకా కన్వీనర్ భాస్కర్, నాయకులు అంగూర్ నాయక్, సురేష్‌నాయక్, లక్ష్మణ్, రాజు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కులకచర్ల, సెప్టెంబర్ 9 : ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ విలేజ్ అధికారి చంద్రయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం పరిగి ఆర్టీసీ డిపోమేనేజర్ దగ్గర టీఎస్ఆర్టీసీ గమ్యం అప్ కార్గో లాజిస్టిక్స్, పెళ్లిళ్లకు బస్సుల బుకింగ్‌లపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, గ్రామస్తులు అనంతయ్య, కృష్ణయ్య, బాలకిష్టయ్య, సోమలింగం, షర్పోద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 9 : పీఆర్‌టీయూ బొంరాస్‌పేట, దుద్యాల మండలాల నూతన కార్యవర్గాలను సోమవారం బొంరాస్‌పేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొంరాస్‌పేట మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్, కార్యదర్శిగా శశిధర్, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీహరి, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మీ, కార్యదర్శిగా ఖదీర్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా దుద్యాల మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, మహిళా కార్యదర్శిగా నవ్యశ్రీ, కార్యదర్శిగా వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు అభినందించారు.

రుణమాఫీకాని రైతుల నిర్ధారణ...

కులకచర్ల, సెప్టెంబర్ 9 : రుణమాఫీ కాని రైతుల వివరాలను నిర్ధారణ చేస్తున్నామని కులకచర్ల మండల వ్యవసాయాధికారి వీరస్వామి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి . రుణమాఫీకి అర్హులై ఉండి వివిధ కారణాల చేత రుణమాఫీకాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ



పరిగి, సెప్టెంబర్ 9 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇబ్బందులు పడిన వరద బాధితుల సహాయార్థం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పరిగిలో సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. పట్టణంలోని వ్యాపార సంస్థలు, చిరు వ్యాపారుల వద్ద విరాళాల సేకరణ జరిపారు. ప్రతిఒక్కరు తమవంతుగా సహాయం చేసి వరద బాధితులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ కోరారు. విరాళాల ద్వారా 6663 రూపాయలు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మంగమ్మ, తిరుమలయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

పరిగి: నిమజ్జన ఏర్పాట్లపై చర్చిస్తున్న డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి

కొడంగల్:గొల్ల కుంటలో చెరువును పరిశీలిస్తున్న అధికారులు

పరిగి, సెప్టెంబర్ 9: వినాయక నిమజ్జన ఏర్పాట్లు చేపట్టాలని పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి సూచించారు. సోమవారం పరిగి మండలం లఖ్నాపూర్ ప్రాజెక్టును మున్సిపల్ చైర్మన్ అశోక్‌తో కలిసి ఆయన సందర్శించారు. వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేచోట లైటింగ్, క్రేన్‌ల ఏర్పాటుతోపాటు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఇతర ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ చెప్పారు. రోడ్ల మరమ్మతుతో విగ్రహాల తరలింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, సీఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎస్ఐ సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు బొంబాయి నాగేశ్వర్, మునీర్, నాయకులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, మల్లేష్‌యాదవ్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొడంగల్: వినాయక విగ్రహాల నిమజ్జనానికి గొట్లకుంటలో చెరువును అధికా రులు సోమవారం పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన విద్యుత్, రోడ్డు తదితర సౌకర్యాలు వంటి వాటిని పరిశీలించేందుకు చెరువును సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

తాండూరు, సెప్టెంబర్ 9: నవోదయ ప్రవేశ పరీక్షకు శ్రీనివాస రామానుజన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సెలవు రోజుల్లో ఉచిత శిక్షణ ఇవ్వన్నుట్లు నిర్వాహకులు తెలిపారు. తాండూరు పట్టణం ఇంద్రాచౌక్‌లోని రాంమందిర్ సమీపంలో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఆదివారం, సెలవు దినాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9949272300, 9618534877 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

కులకచర్ల, సెప్టెంబర్ 9 : భారీ వర్షాల కారణంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. గిరిజన విద్యార్థి సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయని వర్షాల కారణంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు వారిరాక పోకలను చూసుకొని వెళ్లాలన్నారు. వర్షాల కారణంగా రోడ్లు గుంతలు పడ్డాయని గిరిజన తండాల్లో విద్యార్థులు జాగ్రత్తగా పాఠశాలలకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

నేడు పీఆర్టీయూ సమావేశం

కులకచర్ల, సెప్టెంబర్ 9 : మండల పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం మంగళవారం కులకచర్ల ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు మండల పీఆర్టీయూ అధ్యక్షుడు గుడాల వెంకటేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, గౌరవాధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి హాజరవుతారని అన్నారు సమావేశం అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. అనంతరం పదోన్నతి, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానకార్యక్రమాన్ని నిర్వహించున్నట్లు తెలిపారు.

అధికారికంగా నిర్వహించాలి

కులకచర్ల, సెప్టెంబర్ 9 : చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రజకసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేశ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించే ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల నాయకులకు, అధికారులకు, యువకులకు, ప్రజలకు ఆహ్వానాలు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం కులకచర్లలో నిర్వహించే ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఐలమ్మ విగ్రహాలను ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

దోమ, సెప్టెంబర్ 9: మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన ఖ య్యూమ్ అనే వ్యక్తి పల్లె దవాఖానాతో పాటుగా కాలనీకి వెళ్లే రోడ్డును ఆక్రమించి దారి లేకుండా చేసిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని పల్లెదవాఖానా కాలనీ వాసి నల్ల రామ్‌నాథ్ సోమవారం మండల తహసీల్దార్ పురుషోత్తం,మండల అభివృద్ధి అధికారి మహేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని 515 సర్వే నం బర్‌లో 30 సంవత్సరాల క్రితం ఎస్సీలకు ఇండ్లు నిర్మించుకోవడానికి 31 గుంటల భూమిని కేటాయించగా అదే సర్వే నంబరులో పల్లె దవాఖానా ఉంది. దవాఖానా దగ్గర పశువులు నీరు తాగడానికి గతంలో ఎన్ఆర్ఈజీఎస్ కింత నీటి తొట్టెను నిర్మించగా అట్టి నీటి తొట్టిని ఖయ్యూమ్ అనే వ్యక్తి కూల్చివేసి ఇంటిని నిర్మించుకోవడమే కాకుండా పల్లె దవా ఖానాకు వెళ్లే రోడ్డును సైతం ఆక్రమించి దారి లేకుండా చేశాడని తెలుపుతూ గతంలో కూడా, ఎంపీడీవో,తహసీల్దార్‌తో పాటుగా ప్రస్తుత కలెక్టర్‌కు కూడా దరఖాస్తులు ఇచి న విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడైనా న్యాయం చేయాలని రామ్‌నాథ్ పేర్కొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి

బొంరాస్‌పేట: దుద్యాలలో కాళోజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 9 : కాళోజీ అంటేనే తెలంగాణ భాష అని, తెలంగాణ యాస, భాషలపై అత్యంత దృఢమైన విధానాన్ని వ్యక్త పరిచిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా సోమవారం దుద్యాల మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలోను, తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లోను కాళోజీ పోరాట స్ఫూర్తి మరువలేనిదని కొనియాడారు. పోరాడుతూ అటు నిజాంకు, ఆంధ్రులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో అనేక సార్లు జైలుకు వెళ్లాడని, నా గొడవ రచన ద్వారా ప్రజలందరినీ ప్రేరే పించిన గొప్ప వ్యక్తి కాళోజీ అని ప్రస్తుతించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మల్లప్ప, ఉపాధ్యాయులు రాములు, సుధాకర్‌రావు, చందర్ నాయక్, ముకుంద్‌రెడ్డి, రాహుల్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో కూడా కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

కొడంగల్: తెలంగాణ భాషా దినోత్సవాన్ని సోమ వారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఘనంగా నిర్వహించారు. కాళోజీ జయంతి వేడుకతో ముందుగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాంబాబు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్, నర్సింహులు, రమేశ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దేముల్‌లో మొక్కుబడిగా ప్రజావాణి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

- మెజార్టీ అధికారులు హాజరు కావడం లేదు
- అధికారుల తీరుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పెద్దేముల్, సెప్టెంబర్ 9 : మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు తూ..తూ.. మంత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి వాటికి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కానీ పెద్దేముల్ మండలంలో మాత్రం పరిస్థితులు అందుకు పూర్తిగా భిన్నంగా తయారయ్యాయి. ప్రజావాణికి ఒక్కొక్క అధికారి ఒక్కొక్క సమయానికి వారికి అనుకూలంగా ఉన్న సమయానికి దర్జాగా హాజరవుతున్నారు. కొందరు అధికారులైతే అసలు ప్రజావాణికే హాజరుకావడం లేదు. అధికారులు ప్రజావాణికి హాజరు కాకపోవడంతో ప్రజలు తమ సమస్యలు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక వెనుదిరుగుతున్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎమ్మార్వో కిషన్, ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతన్ సింగ్,ఏపీవో నర్సింహులు, ఐసీడీయుఎస్ సూపర్‌వైజర్ సునీత, ఎస్ఎల్ఎం మోహన్‌సింగ్, సీఎల్ హుస్సేన్‌లు సమయానికి హాజరుకాగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్,ఫారెస్ట్ ఎఫ్‌బీవో హేమంత్ మధ్యాహ్నం 12 గంటలకు హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి, ఏపీఎం,ఆయా శాఖల ఏఈలు, వైద్య , పశు వైద్య సిబ్బంది ఎవ్వరు కూడా ప్రజావాణికి హాజరు కాలేదు. ఈ విషయంలో ఎంపీడీవోను వివరణ కోరగా అధికారులకు ప్రజావాణి గురించి ఫోన్ ద్వారా సమాచారం పంపిన కూడా సమయానికి హాజరుకావడం లేదు,కొంతమంది అసలే రావడం లేదని,నాకు వారిపైన చర్యలు తీసుకొనే అధికారాలు లేవని, ఉన్నతాధికారులకు ప్రజావాణికి హాజరైన,హాజరుకానీ అధికారుల హాజరు శాతాన్ని పంపిస్తున్నామని,ఉన్నతాధికారుల నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. 8 వారాల నుండి 14 సమస్యల్లో ఎన్ని పరిష్కరించారో చెప్పలేదు? ఎంత మంది అధికారులపై ఉన్నతాధికారులకు నివేదించారో చెప్పలేదు? రిజిష్టర్‌లో సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల వివరాలు ఎందుకు రాయలేదో? చెప్పలేదు. పైగా సమాధానం చెప్పడంలో ఎంపీడీవో దురుసుగా ప్రవర్తించారు.

వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన



కొడంగల్, సెప్టెంబర్ 9: మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం వ్యవసాయాధికారి ఏఈవో దేవేందర్ పర్యటించి పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని భరోసా కల్పించారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు పత్తి, మినుప పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయని, ఇందుకు గాను చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలకు సంబంధించి ఏఈవో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆందోళన చెంద వద్దని, సరైన క్రమంలో మందులు వాడుకుంటే కొంత వరకు పంటను కాపాడుకునే అవకాశం ఉందని తెలిపారు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 9 : మండలంలోని పూర్యానాయక్‌తండా పాఠశాలలో యూత్ ఫర్ సేవ సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలను పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు రవీందర్‌గౌడ్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తూ బాగా చదువుకోవాలని సూచించారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

పరిగి, సెప్టెంబర్ 9 : పట్టణంలోని 11వ వార్డు పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ప్రారంభించారు. ప్రధాన రహదారిలో దుకాణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, బొంబాయి నాగేశ్వర్, నాయకుడు ఎర్రగడ్డపల్లి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

కులకచర్ల, సెప్టెంబర్ 9 : కులకచర్ల మండల పరిధిలోని చాపలగూడెంలో గ్రామానికి చెందిన సాయమ్మ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఆమె అంత్యక్రియలకు ముది రాజ్ సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలకు రూ.ఐదువేలు సహాయం అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899.
NT-331758-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **Mrs.SANDHI VIJAYA KUMARI** (AADHAAR No.3665 5382 5446) Wife of KOYYA ANANDA VARA PRASAD purchasing the bearing **PLOT No.11 & PLOT No.27,** each Plot Land Area of 183 Sq. Yards i.e. Both Plots total Land Area admeasuring 366 Sq.Yards , in Sy.Nos.18 & 19, Situated at **"MEKAVANAMPALLY VILLAGE"**, MOMINPET Mandal, VIKARABAD District, Telangana State from it's Legal Owner and peaceful Possessor namely **M/s.GREENMETRO INFRATECH & PROJECTS PVT. LTD. (CIN No.U70100 TG2014PTC093161)** through it's authorized Person and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property.
Any person/s or any organization is having any right, title, interest, claim, Road widening issues, FTL Land Issue , Assigned Land Issue or any other Govt. Side Issues, Prior Agreements, Token Advances, Civil Issues, Neighbour Issues, Family Issues, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration office, thereafter no claims of whatsoever nature shall not be entertained.
Sd/- S.VENKAT RAO, M.Com, LL.B.
ADVOCATE.
Plot No.1, KONDAPUR "X" ROAD, SERILINGAMPALLY, HYDERABAD.
Cell: 9848247466.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, R.R. DISTRICT AT: L.B. NAGAR
G.O.P. No. 73 of 2024
(under the Hindu Minorities and Guardianship Act, 1956)
IN THE MATTER OF MINORS

Between:
Chinta Chatu Tillu Singh, S/o. Kishan Singh, ...Petitioner
And
All Concerned ...Respondent

Please take notice that the petitioner Chinta Chatu Tillu Singh, S/o. Kishan Singh, filed the above petition u/S-8(2) of Hindu Minorities and Guardianship Act, 1956 on behalf of Minor Son Chinta Chatu Akshay Singh and Minor Daughter Chinta Chatu Akshara to alienate their petition schedule property in favour of prospective purchasers with an intention to use the sale proceeds for the benefit and necessity of Minors Son and Daughter, in respect of below mentioned property. The said GWOP No. 73 of 2024 stands posted on 17/09/2024 for appearance and counter of the respondents. Therefore, if anyone have objection, they should be present in person or through advocate on the aforesaid date at 10:30 A.M. at Hon'ble Principal District Judge Court at L.B. Nagar. Otherwise, you will be set exparte on the said day and the petition will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that undivided share in the agriculture land, Ac 0-24 Gts. in Sy.No. 469/AA of Vattinagulapally Village, Rajendera Nagar Mandal (Now comes under Gandipet Mandal), Ranga Reddy District and Bounded by: NORTH: Land of Takur Pentu Singh, SOUTH: Land of Moddu Balaiah, EAST: Land of Ch.Anantha Reddy, WEST: Land of Moddu Venkatesham.

Sd/- (A.BASAWESHWAR), Advocate
COUNCIL FOR PETITIONER
Date: 28-08-2024, Place: L.B. Nagar.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962